


సింహప్రసాద్

# పాతసీసాలో కొత్తసారా

అనంత కాలవాహినిలా ఉంది సముద్రం. తరాల్లాంటి తరంగాలు ఒడ్డుని తాకడానికి ఒకదానికొకటి పోటీలు పడుతున్నాయ్. దూరాన కడలి అంచున సముద్రమూ, ఆకాశమూ కలిసి పోయినట్లుగా భ్రమ గొలుపుతూంటే అందుకు సాక్ష్యంలా సూర్యుడు సముద్రంలో క్రుంగి పోతున్నాడు.

అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలానే ఉంది కుటుంబరావుగారి మస్తిష్కం. కడలి ఒడ్డున కూర్చున్నారన్నమాటేకాని ఆయన దృష్టి తరంగాల మీద అసలు లేదు.

కుటుంబరావుగారు రిటైర్డ్ తాశిల్దారు. ఆయనో సన్నకారు రైతు బిడ్డ. స్వస్థలం ఒక కుగ్రామం. అయితేనేం అష్ట కష్టాలుపడి చదువుకున్నారు. టవున్‌కి చేరారు. చదువయ్యాక తాలూకాఫీసులో గుమాస్తాగా ప్రవేశించి అంచెలంచెలుగా తాశిల్దారు హోదాకి ఎగబాకి రెండేళ్ళ క్రితమే రిటైరయ్యారు. ఉద్యోగస్థుడయ్యాక తల్లిదండ్రుల్ని తెచ్చి తన దగ్గరుంచుకున్నారు.

కాని వాళ్ళు రాలేదు. పుట్టి పెరిగిన ఆ వూరినీ ఆ తల్లి భూదేవినీ వదిలి రాలేమన్నారు. కానీ ఆ నేలన్నా ఆ పల్లెటూరి మనుషులన్నా ఒంటినిండా సరైన బట్ట అయినా ధరించని రైతు కూలీలన్నా కుటుంబరావుగారికి బొత్తిగా ఇష్టం లేదు. తను పల్లెటూరి వాడ్ననుకోవడం ససేమిరా ఇష్టంగా ఉండేది కాదు. టవున్లూ, అక్కడి నాగరికతా, అధికార్లూ, పారిశ్రామికవేత్తలూ—విలాసకేంద్రాలూ ఇవన్నీ ఎంతో ఇష్టంగా ఉండేవి. అందుచేత మరీ తప్పని సరైతే తప్ప పల్లెకి వెళ్ళే వాడుకూడా కాదు. ఆయన కంటికి వాళ్ళు చీమల్లా కనిపించేవారు. ఆయన దృష్టి ఎప్పుడూ పైనే పై వర్గం వైపే ఉండేది. ఇప్పుడుగా అంతే పెద్దవారితో గొప్పవారితో స్నేహం అంటే చెవి కోసుకుంటారు. తనూ వారిలా గొప్పగా ఇంటా బయటకూడా ఆఫీసర్లా ఉండాలని వాంఛించేవారు. అలా ఉన్నారు కూడా.

కాని తన పెళ్ళి విషయంలో మాత్రం కుటుంబరావుగారు రాజీ పడక తప్పలేదు. ఒక ఆఫీసర్ కూతుర్ని పెళ్ళి చేసుకోవాలనీ పెద్ద కట్నం రావాలనీ తన పెళ్ళి ఏ టవున్ హాల్లోనో జామ్‌అంటూ జరగాలనీ ఎంతో ఇదయ్యారు గాని తనప్పుడు గుమాస్తాయే కావటం వల్ల కాబోలు ఒక్క ఆఫీసరూ పిల్ల నిస్తానని రాలేదు. దానికి తోడు తన మాట వినిపించుకోకుండా మేనమామ కూతురితో పెళ్ళి ఖాయం చేసేశాడు తండ్రి నామమాత్రపు కట్నాన్ని ఒప్పుకుని. ఇక మూడు ముళ్ళూ వేసెయ్యడం తప్ప చేసేదేం లేక అలాగే చేసేశారు.

అదిగో ఆ రోజు అనుకున్నారాయన తన కొడుకు పెళ్ళి మాత్రం తన అభిప్రాయాల కనుగుణంగా చెయ్యాలని. దానికి తోడు రెండేళ్ళే అయినా తాశిల్దారుగా చేశారేమో ఆఫీసర్లతో పుర ప్రముఖులతో కలిసి తిరిగారేమో తనూ గొప్ప వారి తరగతికి అంటే హైక్లాస్‌కి చెందిన వాడన్న భావం, గర్వం కూడా ఆయన కున్నాయి. అందుచేత ఆ స్టేటస్‌ని తన కొడుకు పెళ్ళి ద్వారా మరింత పెంచుకోవాలనే తపనా కాక తన కొడుకు ఒక పెద్ద ఆఫీసర్ లేక

ప్రముఖుడి అల్లు డవ్వాలనీ ఆయన ఆలోచన— పథకంకూడా.

అందుకు తగ్గట్టుగానే పెద్ద పెద్ద వారి సంబంధాలు రాసాగాయి. ఎడ్వకేట్స్ వారద్వారా ఇంజనీరుగా పని చేస్తున్నా డనుకోండి. అయినా అందు కాయన కున్న 'రిటైర్డ్ తాశిల్దారు' హోదాకూడా బాగానే తోడ్పడిందని చెప్పాలి.

నచ్చిన వాటల్లో దివ్యమైన సంబంధాన్ని అంటే తను చేసుకున్నట్టు చదువూ సంధ్యా లేని పల్లెటూరి రైతుని కాక ఎంతో పెద హోదా పదువూ ప్రతిష్ఠ గల వారమ్మాయిని, పెద్ద కట్నం తీసుకు రాను అందముగా చదువూకూడా గల అమ్మాయిని సెలక్ట్ చేదా మనుకుంటూంటే ఆయన అక్కగారు పూడి పడింది—"నా కూతుర్ని కాదని పరాయి సంబంధాని కెలతావా తమ్ముడూ" అంటూ.

కుటుంబరావుగారి బావగారు ఒక ఎలిమెంటరీ స్కూలు టీచర్. ఆయన సర్వీసంతా పల్లెటూళ్ళ లోనే గడుస్తోంది. అంటే వాళ్ళమ్మాయి ఏ రకం గానూ తన అభిప్రాయాల్లో ఒక్కదాన్నికూడా సంతృప్తి పరచ దనడం నిర్వివాదాంశం.

అందుకే వెంటనే అదేశారు—"నే నెక్కడా, బావ ఎక్కడా? పెద్ద పెద్ద వాళ్ళంతా పిల్ల నిస్తా మని ఇం చుట్టూ తిరుగుతూంటే వాళ్ళని కాదనేసి మీ సుప్పి సంబంధం ఏ సుఖం పెట్టుకుని చేసుకో మంటావు?"

ఆవిడా మాటంకి తల్లడిల్లి పోయింది. "ఏదేవిటి తమ్ముడూ! నీలా మీ బావకి పెద్ద ఉద్యోగం లేక పోవచ్చు. నీలామేంసంపాదించలేకపోవచ్చు. నూరోళ్ళలో పెద్ద కట్నా లిచ్చి రంగ రంగ వైభోగం పెళ్ళి చెయ్య లేకపోవచ్చు. అంతమాత్రాన మనా సంబంధం మట్టిదై పోతు దా? మన రక్త సంబంధాలు తుడిచి పెట్టుకు పోతాయా?" అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకుని భారతం చదివింది.

ఆవిడకి సమాధానం చెప్పలేక, చెప్పి ఒప్పించలేక ఇలా సముద్రపుటొడ్డుకి ఒక రకంగా పారిపోయి వచ్చేశారు కుటుంబరావుగారు.

ఎంత సేపాలోచించినా అక్క మాట కాదనటమే మంచిదనిపిస్తూండటంతో 'సరేలే. ఆ మాటే చెప్పేద్దాం. ఏడిస్తే ఏడిసిందిలే. బంధువు లంటా అంటారు రెండు మాటలు. అంతేగా. కనీసం ఇప్పుడైనా తన అభిప్రాయాన్ని నెరవేర్చుకోలేకపోతే ఇంకెప్పుడు నెరవేర్చుకుంటాడు పిండాకూడు తిన్నాక' అనుకుని లేచారు.

అసలే వేసవి కాలం. ఆ పైన చల్లని సాయంకాలం దానికి తోడు పూరు నానుకుని సముద్రం. ఇ కేం? అందంగా అలంకరించుకుని ఆడా మగా పిల్లాపాపా ఎండ రెండలో షికారు కొచ్చారు. ఒంటరిగా జంట లుగా గుంపులుగా జనం. కొందరు కోలాహలంలో మునిగితే కొందరు మౌనంలో ఈతకొడుతున్నారు

ఒక పక్కన ఉన్న జంటని చూసే సరికి కుటుంబ రావుగారి కాళ్ళాగి పోయాయ్ అప్రయత్నంగానే. కళ్ళు పెద్దవి చేసుకుని చూశారు. సందేహం లేదు. వాడు తన కొడుకు శంకర్. ఆమె. . . తన పక్కింట్లో అద్దె కుంటున్న మునిసిపాలిటీలో పనిచేసే గుమాస్తా సింహాచలం కూతురు రమ.

వీళ్ళిద్దరి మధ్యా ఉన్న ది నట్టి స్నేహమే అను కుంటున్నా డిన్నాళ్ళూ. అయితే కాదా? స్నేహం కాకపోతే మరి. . . అలాగే ఉంది వాళ్ళ ధోరణి. ఆ కూర్చున్న తీరూ. ఆ ఎడతెరిపి లేని కబుర్లూ, ఆ కళ్ళల్లోని మెరుపులూ,వీటన్నిటినీ మించి పరిసరాల్ని పూర్తిగా మరిచిపోయి వాళ్ళ లోకంలో వాళ్ళుండడం —ఇవన్నీ ప్రేమికుల లక్షణాలేనన్పందేహంగా. అయితే శంకర్ రమని ప్రేమి.. . .

"ఉహూ లాభం లేదు. చూస్తూ చూస్తూ అష్టైశ్వర్యాల జీతంకూడా సరిగ్గా రాని ఒక గుమాస్తాతో వియ్య మందటమా? అది జరగని పని. జరగ నివ్వకూడని పని. వాళ్ళింకా ముందు కెళ్ళకుండా ఇవాళే తాడో పేడో తేల్చెయ్యాలి.

గబగబా అడుగు లేశారు కుటుంబరావుగారు.

రాత్రి భోజనా లయ్యాక "ఇలా వచ్చి కూర్చో శంకర్! ఒక ముఖ్య విషయం మాట్లాడాలి" అని పిలిచారు కుటుంబరావుగారు హాల్లోని సోఫాలో కూర్చుంటూ.

"నేనూ మాట్లాడాలి డాడీ" అంటూ వచ్చి ఆయన కెదురు గుండా ఉన్న మరో సోఫాలో కూర్చున్నాడు శంకర్.

కుటుంబరావుగారి ముఖం కొంచెంగా ఎర్ర బడింది. అయితే రమ విషయం తనతో చెప్పాలనే నిర్ణయించుకున్నా డన్నమాట అనుకున్నారు. అయినా ఆ భావాలేం కనిపించకుండా సర్దుకుని "ఏ విషయం రా" అనడిగారు.

"అదే డాడీ నా పెళ్ళి విషయం. . ."

"నేనూ అదే చెప్పబోతున్నాన్రా మన పీ టి వ గారూ! జడ్జిగారూ పిల్ల నిస్తా మంటూ కబురు మీద కబురు పెడుతున్నారు. కాంట్రాక్టర్ రమ ణయ్యగా రేకంగా మన ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. . ."

"సారీ డాడీ. నేను మన . పక్కింటి రమని





మీ కేశ సౌందర్యాభివృద్ధికి కొబ్బరినూనె కంటె అతి ఉత్తమమైనదేది?

**కేశవర్ధిని**

చేర్చిన కొబ్బరినూనె




ఔను! మీరు ప్రతి నిత్యమూ తలకు రాసుకుంటూన్న కొబ్బరినూనెలో కొన్ని చుక్కలు కేశవర్ధినిని కలపండి. తల చర్మానికి అంటేటట్టుగా తలకు రాసుకోండి. ఇదే అందంగా తల వెంట్రుకలు పెరగడానికి సాంప్ర దాయిక రహస్యము–కేశవర్ధిని. వెంటనే ఒక బాటిల్ కేశవర్ధినిని కొని వాడండి.

కేశవర్ధిని ప్రొడక్ట్స్
మద్రాసు-600 087

# దీప కాంత

దిశంతాల కాంతి విరియ
దీపకాంత వచ్చింది!
అంధకార మందిరాల
వెలుగువంత తెచ్చింది! !

క్షోభను దిగ్రమింగి
శోభను వెదజల్లింది!
శోకము లోలోన దాచి వెల్గు
మాలికల నల్లింది!!

కనకపు బొమ్మె వెలిగించే
ధనవంతుడయినా
మట్టి ప్రమిద ముట్టించే
నిరుపేద అయినా

అందరికీ సమంగా
వెలుగు పంచులానని
ఎలుగెత్తి చాటుతూ
వచ్చింది దీపలక్ష్మి!

ప్రమదలు ప్రమోదముతో
ప్రమిదలు వెలిగించుచుండ!
బావల గుండెలలో వలపు
భావాలు చివురించుచుండ!!

భామలు మతాబు వెలుగుల తమ
ప్రేమ జవాబులు తెలుపుచుండ
కాకర పువ్వుల రవ్వలతో
కన్నె పిల్లల నవ్వులతో
చిచ్చుబుడ్ల కాంతులతో
చిన్న పిల్లల కేరింతలతో

సీమ టపాకాయల చిటపటలే
సరిగమలుగా చేసుకొని
చిరు అందెల సవ్వడితో
అరుదెంచెను దీపేందిర!

మమతల ఈ మతాబులు
నవ్వే ఈ తారాజువ్వలు
కలకాలము ఈ రీతిగనే
వెలగాలి మన ముందర!!

**- టి. గౌరీశంకర్**

ప్రేమించాను. పెళ్ళిచేసుకోవాలని నిర్ణయించుకున్నాం కూడా''

ఆయన మొహం పల్లనయ్యింది. అతడంత నిర్మొహమాటంగా చెబుతాడ నాయన వూహించలేదు!

''చూడు. పెళ్ళి అనేది ఇద్దరి వ్యక్తుల మధ్య జరిగే తతంగమే అయినా అయిన వాళ్ళకీ సమాజానికీ కూడా దాని సంబంధం ఉంది. కయ్యానికైనా వియ్యానికైనా సమ ఉజ్జీ ఉండాలి. అందుకే పెళ్ళి గురించో నిర్ణయాని కొచ్చే ముందు అంతలి వారి హోదాని కట్నాలనీ మన గవురవాలనీ పరువు ప్రతిష్ఠల గురించికూడా ఆలోచించడం చాలా అవసరం.''

''మీ రిలా అంటారని నాకు తెలుసు డాడీ. మీరే కాదు మీ వృద్ధతరం అంతా అంతే. మీ క్కావలిసింది వంశ మర్యాదలనీ, పరువు ప్రతిష్ఠలనీ ఆస్తి తప్ప పిల్లల ఇష్టా ఇష్టాలు కావు. కాని. . . సారీ డాడీ. మీ తరానికీ మా తరానికీ మధ్య చాలా పెద్ద అగాధం ఉంది డాడీ'' ఉద్రేకంగా అన్నాడు శంకర్.

కొడుకు వంకో సారి ప్రసన్నదృష్టి చూసి అన్నారు కావలిసింది ఆవేశం కాదు శంకర్! ఆలోచన. పెద్ద వాణ్ణి. అనుభవజ్ఞుణ్ణి నీ కంటే బాగా లోకం పోకడ చూసిన వాణ్ణి చెబుతున్నాను కాస్త విను. నువ్వెక్కడో హైదరాబాదులో ఇంజనీరుగా పని చేస్తూ ఉండ వచ్చు. అంతా నిన్ను గుర్తిస్తున్నదీ గవురవిస్తున్నదీ, రిటైర్డ్ తహశిల్దారుగా రబ్బాయి వనే. అవునా? రేపు నువ్వు మునిసిపల్ గుమాస్తా కూతుర్ని పెళ్ళాడితే నీ కెంత గౌరవ మిస్తారో, నిన్నెంత చులకనగ చూస్తారో ఆలోచించు. లత గాడిచ్చే కట్నం పెళ్ళికి నువ్వు కుట్టించుకునే ఒక సూట్ ఖరీదు సాటి ఉండదు. అంతేకాదు రేపు నువ్వు స్కూటర్ కొనుక్కోవాలన్నా ఏ కాశ్మీరో చూసి రావాలన్నా ఆ సింహాచలం ఒక్క పైసాకూడా ఇవ్వలేడు. ఇదే నేను చెప్పిన సంబంధమైతే నీకూ నాకూ కూడా మంచి హోదా గౌరవం లభిస్తాయ్. మన ప్రతిష్ఠ పెరుగుతుంది. నీ కోరికలూ తీరతాయ్. . .'

నవ్వాడు శంకర్. ''క్షమించు డాడీ! నా కాళ్ళ మీద నేను నిలబడతాను తప్ప ఇంకొకరి డబ్బా వద్దు ఇంకొకరి నిల్లు నిచ్చే గౌరవాలూ నా కొద్దు.''

దెబ్బ తిన్నట్టు చూశారు కుటుంబరావుగారు. నీ కెలా చెబితే అర్థం అవుతుంది? అన్నట్టుగా చూసి ఏదో చెప్పబోతూంటే శంకర్‌తో పనిబడి లత వచ్చింది. వారిద్దరూ ఎదురెదురుగా కూర్చుని ఏదో విషయం గురించి సీరియస్‌గా మాట్లాడుకుంటున్నావని గ్రహించి వెనుదిరగ బోతూంటే ''కమాన్ లతా! ఫరవాలేదులే ఇలా వచ్చి కూర్చో'' అంటూ ఆహ్వానించాడు శంకర్. అయిష్టంగానే వచ్చి కూర్చు దామె.

ఆమె వంకో సారి అప్రసన్నంగా చూసి చూపులు మరల్చుకున్నారు. కొడుకుతో కుటుంబరావుగారు ''సరే ఆ విషయం అలా పక్కన పెట్టు. దాని గురించి తరవాత ఆలోచిద్దాంలే. ఇప్పుడు నేను చెప్పేది మాత్రం జాగ్రత్తగా విను. నీ కింకా పెళ్ళి కాకపోవచ్చు కాని నీకు పుట్టబోయే పిల్లల గురించి నీ కొన్ని ఐడియాలు ఉండటం సహజం కదా. వాళ్ళ గురించీ వాళ్ళ చదువుల గురించీ వాళ్ళని తీర్చి దిద్దడం గురించీ నీ ప్లానులూ నీ అభిప్రాయాలూ ఏమిటో చెప్పు వింటాను.''

పిల్లల విషయం లతా కూడా పక్కనుండగా అడగటంతో కాస్త సిగ్గుగా అనిపించింది శంకర్‌కి. తండ్రి ఏ ఉద్దేశంతో అలా అడిగాడో అర్థం కాలేదు. తనూ లతా కలిసి తమకి పుట్టబోయే సంతానం గురించి కొన్ని నిర్దిష్ట అభిప్రాయా లేర్పరచుకున్న మాట నిజమే అయినా అవన్నీ ఎలా చెప్పడం అని ఇబ్బందిపడ్డాడు. ఆసక్తితో ఎదురు చూస్తూండటం గమనించి మెల్లగా చెప్పసాగాడు.

''ప్రతి తల్లీ, తండ్రీ తమ పిల్లలు గొప్ప వాళ్ళవ్వాలని కోరుకోవడం సహజం కదా డాడీ! అలాగే మేమూ... ఇద్దరు పిల్లలు పుడితే ఒకణ్ణి డాక్టర్నీ, ఒకణ్ణి ఇంజనీర్ని చెయ్యాలనుంది. ముఖ్యంగా పెద్దవాణ్ణి మెడిసిన్ చదివించి మారుమూల పల్లెలో ప్రాక్టీసు పెట్టించి పేద సాదలకి ఉచిత వైద్యం చేయించాలని నా ఆశయం. ఇకపోతే చిన్నప్పటి నుంచీ పిల్లలు నా లాగే దైవభక్తులుగా ఉండేట్లు చూస్తాను. ఆడపిల్లల్నీ మగపిల్లల్నీ సమానంగానే చూస్తాం. మగ పిల్లలకి కట్నాలు తీసుకోం. వాళ్ళు ఆస్తి అంతస్తులతో సంబంధం లేకుండా ఎవర్నయినా ప్రేమించి పెళ్ళాడతానంటే మీ లాగా మేం అడ్డు చెప్పం. . .''

చిన్నగా నవ్వారు కుటుంబరావుగారు.

''బాగానే ఉందిరా, కాని నీ పిల్లలు పెద్దల్ని అనుసరించుకుంటే? నాస్తికులుగా తయారయితే?



దీప్తిమంతమైన రంగు రంగుల బ్రిల్ సిరాతో రసవత్తరమైన భావాలకు జిజ్ఞాస కలిగించుకోండి సప్త వర్ణ శ్రేణిలో:



IS 1221

బ్రిల్ సిరాతో

Bril INK

తయారుచేయువారు:
ఇండస్ట్రియల్ రీసెర్చి కార్పొరేషన్
మద్రాసు 600 041 &
బెంగళూరు 560 055

ADWAVE/IRC/1162/TEL

డాక్టర్ అవుతాడనీ ఏ ఎక్స్‌పర్టో అవుతాడనీ అంటే? ఆదర్శంగా లేదు పోదూ లేదని చెప్పి డబ్బు కోసం నానా గడ్డి కరిస్తే? ఏ తక్కువ కులపు అమ్మాయినో ప్రేమించి పెళ్ళాడతానంటే? అప్పుడేం చేస్తావురా?"

శంకర్ విస్తుపోయాడు. విస్మయంగా చూశాడు. అయోమయంగా చూశాడు. పిమ్మట పరిగ్గా పక్కకు కూర్చుని గజగజా ఆలోచించాడు సీరియస్‌గా. తండ్రి అన్నట్లు తన కలాటి విషమ పరిస్థితులెదురైతే? పిల్లలు తన మాటనీ తన అభిప్రాయాల్నీ ఎదిరిస్తే వాళ్ళ గురించి తను కన్న కలల్ని కల్లలు చేస్తే? తానేం చేస్తాడు? వాళ్ళతో ఏకీభవిస్తాడా? నో నెవ్వర్.

"వాళ్ళని చస్తే సపోర్టు చెయ్యను డాడీ. వాళ్ళు గొప్ప ఆదర్శవాదులుగా పది మందికీ సాయం చేసేవాళ్ళూ కావాలి గాని మట్టి స్వార్థపరులు కాకూడదు. నాస్తికత్వాన్నీ, వర్ణ సంకరాన్నీ నేను సహించను. శాఖా భేదం ఉన్నా స్వామంతస్తుల పిల్లని ఆస్తీ అంతస్తూ లేకపోయినా ప్రేమిస్తే పెళ్ళికి ఒప్పుకుంటాను గాని బొత్తిగా ఏ అంటరాని కులస్తురాలినో చేసుకుంటా నంటే ఎలా సహిస్తాను? ఎలా సమర్థిస్తాను?" ఆవేశంగా అన్నాడు శంకర్.

ఈ సారి గట్టిగా నవ్వేశారు కుటుంబరావుగారు. నివ్వెరపోయి నొసలు ముడి వేసి చూడసాగాడు శంకర్.

విస్మయంగా తండ్రీ కొడుకుల సంభాషణని వింటూ కూర్చుంది రమ.

"నువ్వు చెప్పిందాన్నిబట్టి చూస్తుంటే ప్రతి తండ్రికీ తన పిల్లల గురించి కొన్ని అభిప్రాయాలూ ఆలోచనలూ ఉంటాయనీ, అవి నెరవేరేట్లు చూస్తానీ అలాచెయ్యడం తప్పు కాదనీ స్పష్టమవుతోంది. అలాగే తను సాధించని దానిని కొడుకు చేత సాధింప చేయాలనీ తను చేరలేని తీరాలకు కొడుకుల్ని చేర్చాలనీ తన కలల్ని పిల్లల విషయంలోనైనా నిజం చెయ్యాలనీ తన ఆదర్శాలు పిల్లలైనా ఆచరించాలనీ ఆకాంక్షించడం తప్పు కాదనీ అది సహజమనీ బుజువవుతోంది. నిజంకాదా అంతేనా శంకర్. అందుకే తరాల మధ్య ఇన్ని అంతరాలూ వైరుధ్యాలూ ఉంటున్నాయి. కాదంటావా సరే ఆ విషయం అలా వదిలి అసలు విషయంలోకొస్తే మన విషయంలోనూ అంతే జరుగుతూందిరా. నా కొడుకు ఒక పెద్ద ఆఫీసర్ అల్లుడు కావాలనీ బోలెడు కట్నం రావాలనీ మన వంశ ప్రతిష్ఠలు ఇనుమడించాలనీ నీ హోదా—తద్వారా నా గౌరవమూ పెరగాలనీ ఇలా ఎన్నెన్నో అనుకున్నానా. వాటి గురించే మేనకోడల్ని కోడలిగా చేసుకోమని చెబుతున్నానురా. అందుచేతనే నేనిప్పుడు వాటిని అనుసరించమనుకోడం తప్పంటావా చెప్పు? తన కొడుకు శ్రీరామచంద్రుళ్ళా పితృవాక్యపరిపాలకుడు కావాలనుకోడం అత్యాశ అవుతుందా చెప్పు?"

"కానీ నాకూ మనసుంటుందనీ దానికీ ఇష్టాయిష్టాలుంటాయనీ నేను మంచి చెడ్డలాలోచించి నిర్ణయానికి రాగలననీ. . ."

"నీకే కాదు నీ పిల్లలకీ అవి ఉంటాయి కదరా. మరి నువ్వలా ఆలోచించావా? లేదే నీ అభిప్రాయం ప్రకారం పెద్ద వాడు డాక్టర్ కావాలనీ పెళ్ళిలో ఫ్రీగా ట్రీట్‌మెంట్ చెయ్యాలనీ ఇలా ఎన్నో చెప్పేవు కదురా. అన్నీ నీ ఆలోచనలు కాని నీ పిల్లల ఆలోచనలు కావు కదా? ఆలోచించి సమాధానం ఏమిస్తావో ఇవ్వు చూద్దాం."

బెదిరి పోయాడు శంకర్.

తండ్రి అన్నది అక్షరాలా నిజమే మరి. పూర్వ తరం అంటూ పెద్దవాళ్ళని తను విమర్శిస్తున్నాడు. రేపు తన పిల్లలూ తనని లాగే. మరేంటి దీనికి పరిష్కారం? అయినా తన పిల్లలు తను కిష్టమైన రీతిలో ఉండాలని తల్లి దండ్రులు ఆలోచించడం తప్పెలా అవుతుంది? కనీ పెంచి పెద్ద చేసిన తల్లి దండ్రులకి పిల్లల్ని తీర్చి దిద్దగల హక్కూ అధికారమూ ఉండవా? ఎందుకుండవ్? తప్పకుండా ఉండి తీరతాయ్. కేవలం తమ బాగు కోసం నిస్వార్థంగా కృషి చేసే తల్లి దండ్రుల మాటల్ని మన్నించి వారు చెప్పినట్లు నడుచుకోవడం పిల్లల బాధ్యత, కర్తవ్యంకూడా. బాగానే ఉంది కాని అదే తనకు అన్వయించుకోవాలంటే చాలా చాలా ఇబ్బందికరంగా ఉంది. . .

తీవ్ర ఆలోచనా ప్రవాహంలో కొట్టుకు పోతున్న కొడుకుని చూసి మర్మంగా నవ్వుకో సాగారు కుటుంబరావుగారు.

హఠాత్తుగా అంది రమ— "మీ ప్రశ్నకి నేను జవాబు చెప్పనా అంకుల్?"

"నువ్వా?"

"ఊ."

"చెప్పు చూద్దాం" హేళనగా నవ్వుతూ అన్నారు.

"ఇంగ్లండులో కాబోలు ఒక సామెత ఉంది. పిల్లల్ని ఐదేళ్ళ వరకూ రాజకుమారుల్లా పెంచాలట. అక్కడినుంచి పదిహేనేళ్ళ వరకూ బానిసల కన్నా హీనంగా చూడాలట. ఆతర్వాత స్నేహితులుగా మాత్రం భావించాలట. అంటే పిల్లలు ఎదిగే వరకూ పెద్దలు గైడింగ్ ఇవ్వాలి. ఎదిగి తమంతటతాము ఆలోచించుకో గల వాళ్ళయ్యాక కేవలం స్నేహితుల్లా మంచిచెడుల్ని వివరించి సలహాలివ్వాలి తప్ప తమ అభిప్రాయాల్ని బలవంతంగా రుద్దకూడదు. అంటే అంతిమ నిర్ణయం పిల్లల చేతుల్లోనే ఉంటున్నమాట. అలా చేసినప్పుడు తరాల మధ్య ఇంత పెద్ద గేప్ ఉండదు. అప్పుడు తను చెప్పినట్లు పిల్లలు వినలేదని పెద్దలో, పెద్దలు మన్నించ లేదని పిల్లలో అనుకోవలసిన పరిస్థితి రాదు. అంటే తమ అనుభవ సారాన్నీ విజ్ఞానాన్నీ పిల్లల కందిచ్చి వాళ్ళ చేత ఆలోచింప చేయడం పెద్దతరపు బాధ్యతన్నమాట. యామై కరెక్ట్ అంకుల్?"

కుటుంబరావుగారు మాట్లాడ లేకపోయారు. ఒక గుమాస్తా కూతురుగా పెరిగి ఏ ప్రతిష్ఠ లేని వారి సంతానమూ అని తను తోసి పుచ్చిన అమ్మాయిలో అంత ప్రతిభా ఆశ్చర్యంగా చూడ సాగాడు.

శంకర్ ఉత్సాహంగా అన్నాడు. "కరెక్ట్ డాడీ! రమ చాలా బాగా చెప్పింది. మేము ఆ మాటమీదే నిలబడతాం డాడీ. మేము మా పిల్లల్ని స్నేహితుల్లా ఆదరిస్తాం తప్ప అనుచరులనుకుని శాసించం. మరి మీరేమంటారు డాడీ మా పెళ్ళి విషయం గురించి?"

"నీదే గెలుపురా." ★